"ప్రభూ!" పెద్దగా గొంతెత్తి అరిచాడు చిత్రగుప్తుడు.

యమధర్మరాజు ఉలిక్కిపడి భయంతో అటు ఇటు చూసి ఎదురుగా కూర్చుని వున్న చిత్రగుప్తుడ్ని చూసి "ఏం చిత్రగుప్తా! భారతదేశం నుండి వచ్చెడి పాపులనుండి లంచములు మరిగి కండ కావరము వచ్చినదా ఏమి? ఎందుకలా అరుపులు. పైన ఇంద్రలోకము నుండి ఇంద్రుడు కోపముతో వంగి చూచుచు కళ్ళెర్ర చేయుచున్నాడు. మరీ అదురుపాటు వలదు" మందలించాడు.

"ఏం చేయను ప్రభూ! ఈ కొలువు చేసి చేసి మరీ విసుగనిపించుచున్నది. అందుకే కొంచెం బి.పి..పెరిగినది ఏం చేయమందురు?" వినయముగా చెప్పాడు చిత్రగుప్తుడు.

"అటులనా? ఈ పదవి కావలెనని శశీదేవితో చెప్పి మరీ రికమెండేషన్ చేయించుకుని వున్నావు కదా! అయన ఈ పదవి నీకీయ మననగా శశీదేవి అలుక వహించగా ఇంద్రుడు దిగివచ్చి ఈ పదవి ఇచ్చియుండెనని మరచితివా?"

"అవండి ప్రభు! మరీ నా ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్ళి మరీ హింసించకండి. అప్పుడు ఏదో అలా నరదావడి యుంటిని మన్నించండి" లెంపలు టపటప వాయించుకున్నాడు చిత్రగుప్తుడు.

" సరి సరి. పెద్దగా ఎందుకు అరచితివో చెప్పుము."

"భారతదేశమందు పుల సంఖ్య మిక్కిలి పెద్దదవుచున్నది ప్రభు! దానివలన మనకు విశ్రాంతి లేకుండా శిక్షించాల్సి వుంటుంది."

"అయితే ఏం చేయుదమందువు?"

"ఓ రాజకీయ పార్టీ నాయకుడు ప్రజలకు కంటకముగా తయారయినాడు. అతడిని తీసుకొచ్చినా భూలోకమున కొంతవరకు శాంతి స్థాపించిన వారం అవుతాం"

"అయితే వాడిని వెంటనే కొని రమ్ము" అని "జటా, జటా. గటా గటా" పిలిచాడు. ఇద్దరు యములు వెంటనే ప్రత్యక్షమయ్యారు.

"మీరు వెంటనే భారతదేశమున ప్రజలను అల్లకల్లోలము చేయుచున్న ఫలానా నామధేయములు కల రాజకీయ నాయకుడిని తోడ్కొని రమ్ము" అన్నాడు చిత్రగుప్తుడు. యములిద్దరు బమ్ అని మాయమయ్యారు.

"చిత్రగుప్తా! ఈ నరరూప రాక్షసుడిని చంపటానికి విష్ణువు మరో అవతారం ఎత్తినా ఎత్తవచ్చు. మనం తొందర పడుచుంటివేమోనని అనుమానముగా వున్నది" అన్నాడు యమధర్మరాజు.

అందులకు మీరేమి విచారించకండి. కొన్ని వేల వత్సరాల క్రితం విష్ణువుకు మారువేషాలు వేయడంలో ఎంతో ఆసక్తి వుండెడి మాట

# హాస్యం హాస్యం



\- మహర్షి

వాస్తవమే. కాని ఆయనకు బద్ధకమెక్కువై చూసీ చూడనట్లు మిన్నకుండి మనలకే ఆ డ్యూటీ చేసుకొమ్మని ఆ మధ్య మా ఇంటికొచ్చి చెప్పాడు ప్రభూ!" చిత్రగుప్తుడు చెప్పాడు.

యమధర్మరాజు ఆలోచనలో పడ్డాడు. నాకు తెలియకుండా విష్ణువు చిత్రగుప్తుడు కలిసినారా! అంటే ఇంద్రునితో కూడా కలిసి

## యమ రాజకీయం

వుంటాడు. అయితే నా పదవిమీద ఈతని కన్ను పడింది కాబోలు. ఎక్కడ కొట్టాలో అక్కడ గురి చూసి కొడితే మాడు పగిలి పూరుకుంటుంది. ఆ తరువాత ఇంద్రునికి చెప్పి నా బంధువు పదవిని అంటగట్టాలి. గుంట నక్కా, మునగితొక్కా, నరకం దొక్క అనుకుని తల పంకించాడు.

యములిద్దరూ ధన్‌మని ఒకచోట ప్రత్యక్షమయ్యారు. వారిని చూసిన జనం పకపకా నవ్వుకుంటున్నారు. ఆడాళ్ళు పైటచెంగు నోటివద్ద పెట్టుకుని కిసుక్కు కిసుక్కున నవ్వుతున్నారు.

"గట గటా! మల్ని చూసిన మానవులు అలా నవ్వుకొనుచున్నారేమిటి?" అన్నాడు జటాజటా.

"నాకును అదే అనుమానముగా యున్నది" అన్నాడు గటాగటా.

జటా జటా కోపంగా గటాగటా నెత్తిన ఒక్క మొట్టికాయ వేసి నాకొచ్చిన అనుమానమే నీకును రావలెనా?" అన్నాడు.

"సరి సరి. నాకేం దెబ్బ తగలలేదు కానీ ఎవరినైన అడుగుదాం పద" అంటూ నెత్తిమీద బరబర గోక్కుని, కాస్త ముందుకెళ్ళి అదే విషయం అడిగారు ఇద్దరు కోరస్‌గా.

వాళ్ళు పకపకా నవ్వి "మీరు మరీ పిచ్చిపుల్లాయంత వెర్రి బాగులోడి పలె వున్నారు. మీరు ఆకారంలో కాస్త భయంక్రరంగా వుంటారు. కానీ ఇక్కడ మనసులు, ఆలోచనలు మరింత భయంకరంగా వుంటాయి" చెప్పాడు.

ఆ రాజకీయ నాయకుడి ఇల్లు అడ్రస్ తెలుసుకుని ఇంట్లోనికి దారి తీశారు. "ఫలానా రాజకీయ నాయకుడివి నువ్వేనా?" అడిగారు.

"అవునవును. నేనే రండ రండి మీ వేషాలు చాలా బాగున్నాయి. ఈ వేషంలో ఎంత మందిని చంపగలిగితే అంత మందిని చంపండి. ఈ దెబ్బతో సిటి నగం ఖాళీ అయిపోవాలి" అన్నాడతను ఆనందంగా తొడలు చరుచుకుంటూ.

"ఒరేయ్ పాపి! మేము నిజంగానే యములం. పద నరకానికి?" అన్నాడు జటాజటా.

"ఎందుకు?" క్వశ్చన్ మార్కు మొహం పెట్టాడు నాయకుడు.

"ఎందుకా? నీకు ఇంద్ర పదవి కట్టబెడదామని! సిగ్గులేకుండా ఎలా అడుగుతున్నావ్! నువ్వు చేసిన పాపములన్నిటికీ శిక్ష అనుభవించవద్దా?" అన్నాడు గటాగటా.

"ఏమిటి? నేను పాపములు చేశానా? మాటలు తిన్నగా రానీయండి. జనాభా విపరీతంగా పెరిగిపోయి భూమాత నా కలలో కనిపించి భూభారం తగ్గించమని వేడుకుంటుంటే ఆలోచించి మతకలహాలు రగిలించి

ఎంతసేవ చేస్తున్నానో చూడు" అన్నాడు రా.నా. (రాజకీయ నాయకుడు)

"అవన్నీ మాకు తెలియదు. మా ప్రభువు చెప్పింది మేము ఆచరించి తీరాల్సిందే. పద" అంటూ గటాగటా, జటాజటా చెరొక చెయ్యి పట్టుకుని ఆవేశమార్గాన తెలుగు సినిమాలో తీసుకెళ్ళినట్లు తీసుకెళ్ళి మయధర్మరాజు ముందు నిలబెట్టారు.

"ప్రభూ! నేను చెప్పిన పాపి వీడే" అంటూ దగ్గరకెళ్ళి మెల్లగా చెబుతుంటే రా.నా.

"ఓయ్ చిత్రగుప్తా! ఏమిటి ఆయన దగ్గరకెళ్ళి చెవిలో గుసగుసలాడుతున్నావ్! నేను తలచు కుంటే మీ ఇద్దరి మధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా చేయగలను జాగ్రత్త" పెద్దగా అరిచాడు.

"అధిక ప్రసంగము వలదు. మేము చెప్పిందే ఇక్కడ అమలు కావలెను. ఈ పాపిని కొలది కాలం స్వేచ్ఛగా వదులుము. ఆలోచించి శిక్ష విధించెదము" చెప్పాడు ధర్మరాజు. ఆ మంత్ర తంత్రాలు మీ నరకాన్ని ఛిన్నా భిన్నం చేయు టకు అనుకుని నవ్వుకున్నాడు.

"నా ప్రియమైన యములారా! ఇక్కడ మీరు ఎలా పాపుల్ని హింసిస్తారో నేను భూలోక మున ప్రజల్ని అలాగే హింసించేవాడినన్నమాట. ఇక్కడ మీకు చాలా అన్యాయం జరుగుతున్నది. కాబట్టి..... నా మాట వినండి. మీరంతా వెట్టి చాకిరీనుండి విముక్తులు కండి. కావాలంటే నేను ఇంద్రునితో మాట్లాడతాను" రా.నా. చెబుతున్నాడు.

రాజకీయ నాయకుడు చిత్రగుప్తుణ్ణి సీక్రెట్‌గా కలిశాడు. అందుకు చిత్రగుప్తుడు "నీచ మానవా? నీ జిత్తులమారి నక్కవేషాలు నా దగ్గర పనిచేయవు. వెళ్ళు" కసురుకున్నాడు.

"అయ్యో రాత! నీకేదో సహాయం చేద్దామని మరీ వచ్చాను. కొంచెం కూడా ఆలోచించే బుర్ర లేదు కాబట్టే జీవితాంతం ఇలా వుండిపోయావు" అన్నాడు నిష్టూరంగా.

"అయితే ఏమందువు? అన్నాడు చిత్రు గుప్తుడు ఎవరైనా గమనిస్తున్నారేమోనని కళ్ళు అటు తిప్పి పరిశీలించి.

"అయినా నాకెందుకులే" అన్నాడు రా.నా. బెట్టుసరిగా.

"లేదు మానవా చెప్పు చెప్పు" బ్రతి మాలాడు చిత్రగుప్తుడు.

"నీవు ఎంత కాలమని అలా ఫైళ్ళు తిరగేసుకుంటూ మా లోకంలో గుమాస్తాలా కూర్చుంటావ్! నీకా వజ్రపుసింహాసనం మీద కూర్చుని యమధర్మరాజువలె పెత్తనం చెలా యించాలని లేదా?"

"అది అయ్యేడి పనిమాత్రం కాదు. ఎందుకంటే ఈ పదవి పొందుటకు నేను అష్ట కష్టాలు పడి యుంటిని" చెప్పాడు చిత్రగుప్తుడు.


"ఇలాంటి బోడి పదవి రోజుకొకటి సంపా దించవచ్చు. నాతో చేతులు కలిపితే రేపిపాటికి నిన్ను ఈ నరకానికి రాజును ధర్మరాజును యమధర్మరాజుని చేయగలను"

"అబ్బ అబ్బ ఎంత చల్లని మాట చెప్పావు మానవా? ఇలాంటి కోరిక నా మనసులో త్రేతాయుగం నుండి వున్నది. కానీ అది తీర కున్నది. ఏం చేస్తావో చెప్పు" చిత్రగుప్తుడు.

"నీకీ పదవి వస్తే నాకేం లాభం"

"ఏం కావాలో చెప్పు" అడిగాడు చిత్రగుప్తుడు.

"నన్ను స్వర్గానికి పంపుతావా! అక్కడ అప్సరసలను ఒక చూపు చూసి నా జీవితం ధన్యం చేసుకుంటాను" ఆశగా అడిగాడు రా.నా.




చిత్రగుప్తుడు ఆలోచించాడు. వెంటనే అతని కళ్ళు మెరిచాయి. సంతోషంగా అంగీక రించాడు.

"అయితే విను. యములకు పిచ్చి ఆలోచన తలకెక్కించాను. వాళ్ళంతా నీ పక్షాన మొగ్గు చూపుతున్నారు. రేపు నువ్వు ఇంద్రుడి దగ్గరకెళ్ళి ఈ విషయం డైరెక్ట్‌గా మాట్లాడు. ఆయన చచ్చినట్లు ఒప్పుకుని తీరతాడు. కాదు, కూడదు అంటే నన్ను తీసుకెళ్ళు. మా లోకం గురించి వివరించానంటే బుర్ర గిర్రున తిరిగి నిన్నే నరకాధీసుణ్ణి చేసి తీరతాడు. ఏమంటావ్" అన్నాడు రా.నా.

రా.నా. గుట్టు చప్పుడు కాకుండా ఎవరూ గమనించకుండా యమధర్మరాజును కలిశాడు. "అయ్యో అయ్యో, మీకు తెలియకుండా మీ మీద జరుగుతున్న కుట్రలను గమనిస్తు న్నారా? చిత్రుగుప్తుడు యములనందరినీ కూడ గట్టుకుని మిమ్మల్ని పదవీ భ్రష్టులను చేయుటకు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నాడు. మీరిలా మిన్నకుంటే అది జరిగి తీరుతుంది. మీరు తొందర పడాలి. ఆ ముసలి డొక్కు చిత్రగుప్తుడు నమ్మిన బంటులా మీ వెనకే గోతులు తవ్వుతుంటే చూసి భరించలేక మీకు చెబుతున్నాను. లేవండి. లేచి ఇప్పుడే ఇంద్రుడిని కలవండి. చిత్రగుప్తుడిని ఆ పదవి నుండి పీకించి మీ బావ మరదినో, మీ అల్లుడికో ఆ పదవి కట్టబెట్టండి" చెప్పాడు యమధర్మరాజు అంతా విని అగ్గిమీద గుగ్గిలం అయ్యాడు.

"బాబ్బాయి ఈ విషయము నేను చెప్పానని మాత్రం చెప్పకండి. ఇందుకంటే విషయం గ్రహించిన నేను మీకు చెబుతానేమోనని నన్ను స్వర్గానికి పంపిస్తావని వాగ్దానం చేశాడు"

"అటులనా? నేనే నిన్ను స్వర్గమునకు పంపించెదను. నీవు నిశ్చింతగా వుండుము. నేను ఇంద్రుని వద్దకువెళ్ళి విషయం చెప్పి చిత్ర గుప్తుని పదవి ఊడబెరికించి వచ్చెద" అంటూ కోపంగా కళ్ళెర్ర చేసి గద పట్టుకుని, దున్నపోతు నెక్కి వాయువేగమున వెళ్ళాడు.

రాజకీయ నాయకుడు జుట్టు జుట్టు పట్టుకుని లబోదిబోమని చావండి" అన్నాడు నవ్వుతూ.

యమధర్మరాజు వెళ్ళేటప్పటికి ఇంద్రుడు కోపంగా చూసి " ఏమిటిది ధర్మరాజా! మీరిద్దరూ ఇలా కొట్లాడుకుంటే దేవతలు నవ్వుతారు కదా! మీరిద్దరు సఖ్యతగా వుండక పోతే చెప్పండి నా బావమరది, అల్లుడు వున్నారు. వారికీ ఈ పదవులు అప్పగిస్తాను" అని దివ్యదృష్టితో చూసి దీనికంతటికి కారణం మీరు భూలోకం నుండి తీసుకొచ్చిన రాజకీయ నాయకుడు. తక్షణం వాడిని భూమికి నరకానికి మధ్యలో తలక్రిందులుగా వ్రేలాడదీయండి. రోగం ముదురుతుంది. అని చివాట్లు పెట్టి మరీ పంపించాడు ఇంద్రుడు. చిత్రగుప్తుడు, యమ ధర్మరాజు చివరికి ఒకరినిఒకరు మన్నించుకుని చెట్టా పట్టాలేసుకుని నరకానికి వచ్చి రాజకీయ నాయకుడిని ఇంద్రుడు చెప్పినట్లు శిక్షించి హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు.